

# కొనుగోలు కేంద్రంలో చివరి ధాన్యం గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

## పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- ధాన్యం కొనుగోళ్ల కోసం 22 వేల కోట్లు కేటాయింపు
- హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు
- వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ధాన్యం రవాణా కోసం వినియోగం
- ఖమ్మం ఐడీఓసీలో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** కొనుగోలు కేంద్రంలో చివరి ధాన్యం గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.గురువారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్,కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్,కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేనీ సాంబశివరావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ధాన్యం కొనుగోళ్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 8,575 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ యాసంగి సీజన్‌లో రాష్ట్ర వ్యాప్తంగా 65 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగి సుమారు 140లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వచ్చినట్లు చెప్పారు. ఇందులో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు

మిగతా 2 లో...

జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
శుక్రవారం | 15 | మే | 2026 ◆ పేజీలు : 5





# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం...

- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి.
- జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభం.
- ధరణి, సాదా బైనామా సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తాం.
- ఏదులాపురం మున్సిపాలిటీలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి పొంగులేటి.

**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి గురువారం ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని టీసీవీ రెడ్డి ఫంక్షన్ హాల్‌లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా

మిగతా 2 లో...

# కల్లూరు గూడెం ఆయిల్ పామ్ ప్యాక్టరీని సందర్శించిన ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్

**వేంసూరు మే 14 ప్రజాజ్యోతి** వేంసూర్ మండలంలో నూతనంగా నిర్మిస్తున్న కల్లూరుగూడెం ఆయిల్ పామ్ ప్యాక్టరిని గురువారం సందర్శించారు ఆయిల్ ఫెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఆయిల్ ఫెడ్ ఆధ్వర్యం లో నూతనంగా నిర్మిస్తున్న కల్లూరు గూడెం ఆయిల్ పామ్ మిల్లు యొక్క ప్రాజెక్ట్ పురోగతి తెలుసుకొనుటకు క్షేత్ర సందర్శన చేసారు,పనుల పురోగతిని పరిశీలించి సంబందిత కాంట్రాక్టర్లు కి వీలైనంత త్వరగా పనులు ముగించి ఫ్యాక్టరీని ప్రారంభించాలని ఆదేశలు జారీచేసారు. దీనిని పరిశీలించి పనుల జాప్యం జరగకుండా చూడాలని ప్లాంట్లు & ప్రాజెక్ట్స్ మేనేజర్ శ్రీకాంత్ రెడ్డి , ఫ్యాక్టరీ ఇంచార్జి పవన్ కుమార్ లకు అదేశాలు జారీ చేసారు. వీరి వెంట సుధాకర్‌రెడ్డి ఆయిల్ ఫెడ్ అధికారి, సరోజినీదేవి జాయింట్ డైరెక్టర్ హార్టీకల్చర్, మధుసూదన్‌రావు డీహెచ్‌ఎస్‌ఓ ఖమ్మం, కల్లూరుగూడెం రాంరెడ్డి, రైతులు ఉన్నారు.



# పెద్ద తండా గోడౌన్ల వద్ద అక్రమ వసూలు

- వేబ్రిడ్జ్ కాటా 300, అక్రమ వసూళ్లు...
- బస్తాకి 6 రూపాయలు,ట్రక్కు దిగుమతి, 500 వసూలు...
- ఆగ్రహంతో రోడ్డెక్కిన రైతన్నలు...
- హమాలీలు ఉద్యోగాల దోపిడీ ఆరోపణలు... పెద్ద తండా వేర్హౌస్ వద్ద రైతుల నిరసన..
- పట్టించుకోని అధికారులు



**ఖమ్మం రూరల్ ప్రజాజ్యోతి :** ఖమ్మం రూరల్ మండలంలో మొక్కజొన్న రైతులపై అక్రమ వసుళ్ళకు అడ్డాగా మారిందని చెప్పాలి. వేబ్రిడ్జ్ కాటా పేరుతో300 అక్రమ వసూళ్లు చేస్తున్నారు. మరియు బస్తాకి 6 రూపాయలు మరియు దిగుమతి, ట్రక్కుకి అదనంగా 500. వసూలు చేస్తున్నారు. ఆగ్రహంతో రోడ్డెక్కిన రైతులు. హమాలీలు ఉద్యోగాల దోపిడీ ఆరోపణలు... పెద్ద తండా వేర్హౌస్ వద్ద

మిగతా 2 లో...

## పెద్ద తండా గోడౌన్ల వద్ద అక్రమ వసూలు...



(మొదటి పేజీ తరువాయి...)

రైతుల నిరసన .మండల పరిధిలోని పెద్దతండా వద్ద గల స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోడౌన్ల వద్ద గురువారం తీవ్ర ఉద్రిక్తత చోటుచేసుకుంది. మొక్కజొన్న రైతుల నుండి గోడౌన్ ఉద్యోగులు,హమాలీలు అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారన్న ఆరోపణలతో పరిస్థితి ఘర్షణకు దారితీసింది. తమను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారంటూ రైతులు ఆందోళనకు దిగడంతో అక్కడ యుద్ధ వాతావరణం నెలకొంది..... కష్టపడి పండించిన పంటను అమ్ముకుందామని వచ్చిన రైతులకు అడుగడుగునా దోపిడీ ఎదురవుతోంది. గోడౌన్ ఉద్యోగులు, హమాలీలు కుమ్మక్కై ప్రతి ట్రాక్టర్ ట్రక్కుకు రూ. 500 అదనంగా ఇస్తేనే లోడింగ్, అన్ లోడింగ్ చేస్తామంటూ వేధిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. ఈ అక్రమ వసూళ్లకు అంగీకరించని రైతుల ట్రాక్టర్లను గోడౌన్ లోనికి అనుమతించకుండా గంటల తరబడి రోడ్లపైనే నిలిపివేస్తున్నారని పెద్దతండా వేర్ హౌసింగ్ గోడౌన్స్ లో రైతుల ఆందోళన చేపట్టారు.

### ››› కిలోమీటర్ల మేర నిలిచిన ట్రాక్టర్లు....

అధికారుల మొండి వైఖరి కారణంగా పెద్దతండా ప్రధాన రహదారిపై మొక్కజొన్న లోడుతో ఉన్న ట్రాక్టర్లు కిలోమీటర్ల మేర బారులు తీరాయి. ఎండ తీవ్రతకు తోడు, అక్రమ వసూళ్ల ఒత్తిడితో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ మొత్తం వ్యవహారంలో జీవన్, నరసింహారావు అనే ఇద్దరు ఉద్యోగులు కీలకంగా వ్యవహరిస్తున్నట్లు రైతులు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.వేబ్రిడ్జి వద్ద కాటా వేసిన తర్వాత ఇచ్చే కాటా స్లిప్పులు, ఖాళీ ట్రాక్టర్ల కాటా స్లిప్పులను ఇవ్వకుండా సదరు అధికారులు రైతులను తిప్పలు పెడుతున్నారు.అంతే కాకుండా ఇక్కడి మేనేజర్ మంచితనాన్ని ఆసరాగా చేసుకుని, సదరు ఉద్యోగులు ఆయననే బెదిరిస్తూ తమ అక్రమ దందాను కొనసాగిస్తున్నట్లు సమాచారం.....

### ››› మంత్రి, కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తాం....

మేము కష్టపడి పంట తెస్తే, ఇక్కడ ఒక్కో ట్రాక్టర్‌కు ఐదు వందలు అడుగుతున్నారు. స్లిప్పులు అడిగితే ఇష్టమొచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఉన్నతాధికారులు జోక్యం చేసుకోకపోతే మా పరిస్థితి ఏంటని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు...ఇంత జరుగుతున్న స్థానిక అధికారులు ఈ వ్యవహారాన్ని పట్టించుకోవడం లేదని, తమకు న్యాయం జరగకపోతే రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును మరియు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేస్తామని రైతులు హెచ్చరించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి సదరు అవినీతి అధికారులపై చర్యలు తీసుకోవాలని, అక్రమ వసూళ్లను అరికట్టాలని రైతాంగం డిమాండ్ చేస్తోంది......

## ఉద్యమనేత పిడమర్తి రవికి జన్మదిన శుభాకాంక్షలు

- వేంసూరు మండల ఉద్యమ కారులు



**వేంసూర్ మే 14 ప్రజాజ్యోతి** ఉద్యమ నేత పిడమర్తి రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వేంసూరు మండల ఉద్యమకారులు హైదరాబాద్ నడిబొడ్డున ఉస్మానియా కేంద్రంగా లక్షలాది విద్యార్థులు అందరితో కలిసి తెలంగాణ పోరాటానికి పునాదిలేసినటువంటి పిడిమర్తి రవి గురువారం జన్మదిన సందర్భంగా ఉద్యమకారులు నాయకులు ఈరోజు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు పిడమర్తి పోలీసులు లాఠీలకు బుల్లెట్లకు ఎదురుగా నిలబడి ఉద్యమాలు చేసి ఈరోజు స్వేచ్ఛ తెలంగాణకు పునాదులు వేశారు తను చేసిన ఉద్యమం తన చేసిన కృషి ఎన్నటికీ మరువలేదు అని ఈరోజు మండలం ఉద్యమకారులు ఆయనకు అభినందనలు తెలియజేశారు కాంగ్రెస్ ప్రభుత్వం పెడమర్తి యొక్క ఉద్యమ చరిత్రను జ్ఞాపకం చేసుకుని తనకు సముచిత స్నానాన్ని ఇవ్వాలని కోరుతున్నారు ఈ కార్యక్రమంలో బోయ ప్రసాద్ గౌడెల్లి మోహనరావు మిర్యాల రవి మరియు అనేకమంది ఉద్యమకారులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రంలో చివరి ధాన్యం గింజ వరకు మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది

(మొదటి పేజీ తరువాయి...)

సిద్ధంగా ఉంచిందని తెలిపారు.ఇప్పటి వరకు 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసి రైతులకు 4 వేల 800 కోట్లు చెల్లించినట్లు వెల్లడించారు. రైతుల నుంచి ధాన్యం కొనుగోలుకు తెలంగాణ ప్రభుత్వం ప్రతి సంవత్సరం సుమారు 45 వేల కోట్లు ఖర్చు చేస్తోందన్నారు.సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ప్రస్తుతం అక్కడి పరిస్థితుల కారణంగా హమాలీల కొరత ఏర్పడిందన్నారు. తీవ్ర ఎండల కారణంగా కూడా కొంతమంది హమాలీలు పగటి వేళల్లో పనిచేయలేక పోతున్నారని తెలిపారు. సమస్య పరిష్కారానికి జిల్లా స్థాయిలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.రవాణా సమస్య పరిష్కారం కోసం వచ్చే 15 రోజుల పాటు లారీలు, డీసీఎంలను ప్రధానంగా ధాన్యం రవాణాకే వినియోగించా లని నిర్ణయించినట్లు తెలిపారు. ఇసుక, సిమెంట్ తదితర రవాణాపై నియంత్రణ విధించి ధాన్యం తరలింపుకే ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పా రు. ఈసారి పంట దిగుబడి భారీగా పెరగడంతో నిల్వ సమస్య కూడా ఎదురవుతోందన్నారు. అదనపు గోదాములు, నిల్వ సామర్థ్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల ప్రకారం తేమ శాతం మించకుండా, శుభ్రమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని రైతులకు సూచించారు.క్వింటాల్‌కు ఐదు,ఆరు కిలోల వరకు అక్రమ కటింగ్‌లు చేస్తున్నారనే సమాచారం వస్తోందని, ఇది ఏమాత్రం సహించబోమని హెచ్చరించారు.తాలు, తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెట్టే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడు తూ రైతుల సంక్షేమం కోసం అవసరమైతే ప్రభుత్వం కొంత నష్టాన్ని భరించేందుకైనా సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రభుత్వం కనీస మద్దతు ధరకు అదనంగా 500 రూపాయలు బోనస్ అందించడంతో రైతులు రికార్డు స్థాయి లో వరి సాగు చేశారని తెలిపారు. ధాన్యంతో పాటు మొక్కజొన్న కొనుగోళ్లు కూడా ప్రభుత్వం నిర్వహిస్తోందని,రైతులు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని సూచించారు. చివరి గింజ వరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది" అని స్పష్టం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో తాలు,తరుగు, కటింగ్ లు అసలు ఉండకూడదని ఇప్పటికే కఠిన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు. ఎక్కడైనా రైస్ మిల్లర్లు అక్రమంగా కటింగ్‌లు చేస్తే ఆయా రైస్ మిల్లులను సీజ్ చేస్తామని హెచ్చరించారు.జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో 309 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని చెప్పారు. ఇప్పటి వరకు 94,961 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రాగా, అందులో 80 వేల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసి గోదాములకు తరలించినట్లు వివరించారు. ట్యాబ్ ఎంట్రీ పూర్తైన రెండు రోజులలోనే రైతులకు చెల్లింపులు జరుగుతున్నాయని తెలిపారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడు తూ జిల్లాలో 167 కొనుగోలు కేంద్రా లు ప్రారంభించినట్లు తెలిపారు. జిల్లాలో గన్నీ బ్యాగుల కొరత లేదని స్పష్టం చేశారు. జిల్లాలో పంట కోత ఆలస్యంగా ప్రారంభమైనందున ప్రస్తు తం కొనుగోళ్లు వేగం పుంజుకుంటున్నాయని తెలిపారు.రాబోయే రోజుల్లో ధాన్యం కొనుగోళ్ల పరిమాణం మరింత పెరుగుతుందని పేర్కొన్నారు.కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడు తూ రైతులు ధాన్యం విక్రయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా ప్రభుత్వం అన్ని చర్య లు తీసుకుంటోందన్నారు.కొనుగోలు కేంద్రాల్లో పారదర్శకంగా ధాన్యం సేకరణ జరుగు తోం దని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో తాలు, తరుగు పేరుతో ఎలాంటి కోతలు విధించకుండా అధికారులు కఠినంగా వ్యవహరించాలని సూచించారు. రైతుల నుంచి ఎవరైనా అక్రమంగా డబ్బులు వసూలు చేస్తే వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ రైతులకు కనీస మద్దతు ధరతో పాటు బోనస్ అందిస్తున్న ప్రభుత్వం ఇదేనని తెలిపారు.ప్రభుత్వం మొక్కజొన్న ను మద్ద తు ధరకు కొనుగోలు చేస్తోందని తెలిపారు. ప్రతిపక్షాలు రైతులను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాయ ని, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రభుత్వం చివరి గింజ వరకు మొక్కజొన్న కొనుగోలు చేస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ కమీషనర్ స్టీఫెన్ రవీంద్ర, సిపి సునీల్ దత్,అదనపు కలెక్టర్లు డాక్టర్ పి.శ్రీజ, పి.శ్రీనివాస్ రెడ్డి, కొత్తగూడెం అదనపు కలెక్టర్ డి. వేణు గోపాల్,కొత్తగూడెం ఎస్పీ బి.రోహిత్ రాజ్,భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్,ప్రజాప్రతినిధులు,ఉమ్మడి ఖమ్మం జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వ లక్ష్యం...

(మొదటి పేజీ తరువాయి...)

నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజలతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజల ఆశీర్వాదాలతో ప్రజా ప్రభుత్వం మూడో సంవత్సరంలోకి అడుగుపెట్టిందని తెలిపారు. పేద ప్రజలకు అండగా నిలవడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, రైతులు, మహిళలు, నిరుద్యోగ యువత సంక్షేమం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తొలి రోజుల్లోనే అధికారులను ప్రజల వద్దకు పంపించి సమస్యలపై దరఖాస్తులు స్వీకరించి పరిష్కార చర్యలు చేపట్టామని తెలిపారు. రెండేళ్ల పాలన అనంతరం మళ్లీ ప్రజల వద్దకే అధికారులను పంపిస్తూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. పాలేరు నియోజకవర్గంలో ప్రతి మండలాన్ని మూడు క్లస్టర్లుగా, మున్సిపాలిటీని రెండు క్లస్టర్లుగా విభజించి ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఇప్పటివరకు 11 క్లస్టర్ల కార్యక్రమాలు విజయవంతంగా పూర్తయ్యాయని తెలిపారు. ప్రతి దరఖాస్తుపై అధికారులకు పూర్తి జవాబుదారీతనం ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. కొన్ని సమస్యలను ఇక్కడికక్కడే పరిష్కరిస్తామని, మరికొన్ని సమస్యలకు కొంత సమయం పట్టవచ్చని తెలిపారు. అయితే ప్రతి అర్హత గల దరఖాస్తును నిబంధనల ప్రకారం మూడు నెలల్లోగా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నామని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రేషన్ కార్డుల ద్వారా సన్నబియ్యం పంపిణీ, పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డుల జారీ వంటి పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్య అందించేందుకు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాలలను నిర్మిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో డైట్ ఛార్జీలను 40 శాతం, కాస్మొటిక్ ఛార్జీలను 200 శాతం పెంచామని చెప్పారు. రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. రైతులు పండించిన ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ, సన్నవడ్లకు మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు 500 బోనస్ కూడా అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతు సంక్షేమానికి కట్టుబడి ఉన్న ప్రభుత్వమిదేనని స్పష్టం చేశారు. గత పదేళ్లలో పేదలకు ఇళ్లు ఇవ్వలేదని, అయితే తమ ప్రభుత్వం తొలి దశలోనే లక్షలాది ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి సోమవారం లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా నిధులు జమ చేస్తున్నామని చెప్పారు. జూన్ 2 నుంచి రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు ప్రారంభమవుతుందని, అనంతరం మూడవ, నాల్గవ విడత ఇళ్లను కూడా మంజూరు చేస్తామని వెల్లడించారు. ప్రతి అర్హులైన కుటుంబానికి ఇంటి నిర్మాణానికి 5 లక్షల సహాయం రాజకీయాలకు అతీతంగా అందిస్తామని స్పష్టం చేశారు. ప్రజాదర్బార్ కార్యక్రమాల్లో ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తులు వస్తున్నాయని, గత ప్రభుత్వం ఇళ్లు నిర్మించకపోవడమే దీనికి కారణమని పేర్కొన్నారు. ప్రభుత్వం నిధులను నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తుండటంతో ప్రజల్లో విశ్వాసం పెరిగిందన్నారు. ధరణి కారణంగా ఏర్పడిన భూ సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరిస్తున్నామని తెలిపారు. సాదా బైనామా దరఖాస్తులను కూడా ప్రభుత్వం అర్హత ప్రకారం పరిష్కరిస్తుందని చెప్పారు. త్వరలో పెండింగ్‌లో ఉన్న సాదా బైనామా భూ సమస్యలను పరిష్కరిస్తామని వెల్లడించారు. నిరుద్యోగ యువతకు తొలి ఏడాదిలోనే 70 వేలకు పైగా ఉద్యోగాలు కల్పించామని మంత్రి తెలిపారు. పారదర్శకంగా పరీక్షలు నిర్వహించి ఎలాంటి లీకులు లేకుండా ప్రతిభావంతులైన అభ్యర్థులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో నిరుద్యోగ యువతకు మరిన్ని శుభవార్తలు అందిస్తామని తెలిపారు. జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ...ఏదులాపురం మున్సిపాలిటీలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం మున్సిపాలిటీ పరిధిలో తొలి ప్రజాదర్బార్ కార్యక్రమమని తెలిపారు. ఇప్పటివరకు గ్రామాల వారీగా క్లస్టర్ స్థాయిలో ప్రజాదర్బార్ కార్యక్రమాలు నిర్వహించామని, ఆ కార్యక్రమాల ద్వారా సుమారు 16 వేల దరఖాస్తులు స్వీకరించినట్లు వెల్లడించారు. మంత్రి ఆదేశాల మేరకు ప్రతి దరఖాస్తును అత్యంత ప్రాధాన్యంతో పరిశీలిస్తున్నామని, నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు జయలక్ష్మి, మమత మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చాక తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైందని, ప్రస్తుతం సొంత ఇంట్లో ఆనందంగా జీవిస్తున్నామని తెలిపారు. అలాగే అర్హులైన పేద కుటుంబాలకు రేషన్ కార్డులు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం వంటి పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. ఈ పథకాల ద్వారా ప్రతి నెల సుమారు 4 వేల రూపాయల వరకు ఆదా అవుతోందని వారు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, మునిసిపల్ కమీషనర్, జిల్లా అధికారులు, వార్డ్ మెంబర్లు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకు భారమై జీవితం అవిటిదై

- వరద బాధితుడికి అందని సహాయం ప్రభుత్వ ఆదరణ కోసం ఎదురుచూపులు



**చింతకాని మే14 ప్రజాజ్యోతి ప్రతినిధి** :చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన గుర్రం నాగేశ్వరరావు (40) కుటుంబానికి జరిగిన విషాదం మాటల్లో చెప్పలేనిది.2024లో వచ్చిన తుపాను కారణంగా చెరువులు, కుంటలు,వాగులు, కాలువలు ఉప్పొంగి మున్నేరు వరద భీభత్సాన్ని సృష్టించాయి.ఆ వరదల వల్ల ఎన్నో కుటుంబాలు తీవ్ర నష్టాన్ని చవిచూశాయి. ఆ బాధితుల్లో నాగేశ్వరరావు కుటుంబం ఒకటి. వరద తగ్గిందని భావించి భార్య వసంతతో కలిసి బయలుదేరిన నాగేశ్వరరావు, ఖమ్మం–దంసలాపురం ఫ్లైఓవర్ సమీపానికి చేరుకోగానే బురద కారణంగా ద్విచక్ర వాహనం జారి ప్రమాదానికి గురైంది.ఈ ప్రమాదంలో భార్య వసంత తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. అదే సమయంలో నాగేశ్వరరావుకు కుడిచేయి విరిగింది.కుటుంబ సభ్యులు ఆయనకు చికిత్స అందించేందుకు ఎంతో ప్రయత్నించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్‌లో ఆపరేషన్ చేయించినప్పటికీ చేయి పూర్తిగా పనిచేయకుండా పోయింది. దీంతో నాగేశ్వరరావు వికలాంగుడిగా మారి, ప్రస్తుతం ఒక్క చేత్తోనే తన పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.భార్యను కోల్పోయి,ఇద్దరు కుమారుల బాధ్యతలను మోస్తున్న నాగేశ్వరరావు,శారీరక వైకల్యం కారణంగా ఎలాంటి పనులు చేసుకోలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ప్రమాదం జరిగి దాదాపు ఒక సంవత్సరం ఎనిమిది నెలలు గడిచినా ప్రభుత్వం ద్వారా రావాల్సిన శ్రీనిధి ఇన్సూరెన్స్ ఇప్పటికీ అందలేదు.ఇక వికలాంగుల పెన్షన్ కోసం చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు. కుడిచేయి పూర్తిగా పనికిరాకపోయినా,వైద్యులు 40 శాతం వికలాంగత్వమే ఉందని ధృవీకరణ పత్రం ఇవ్వడంతో ఆయనకు వికలాంగుల పెన్షన్ మంజూరు కాలేదు.కష్టపడి బతికే జీవితాన్ని ఒక్క ప్రమాదం ఛిద్రము చేసింది.భార్యను కోల్పోయి,శారీరక వైకల్యంతో జీవితం భారంగా మారిన నాగేశ్వరరావును ప్రభుత్వం, అధికారులు తక్షణమే ఆదుకుని న్యాయం చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

- ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్



**కారేపల్లి మే 14, ప్రజా జ్యోతి** :సింగరేణి మండలంలో జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను లబ్ధిదారులతో వేగవంతం చేయించి నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని సింగరేణి మండల ఇన్చార్జి ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా మొదటి విడత గా మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులలో మరింత వేగంగా పనులు జరిగి త్వరగా ఇంటి నిర్మాణం పూర్తిచేసే విధంగా చూడాల్సిన బాధ్యత కార్యదర్శులపై ఉందన్నారు. వచ్చే జూన్ 2 నుంచి మరో విడత ఇంద్రమ్మ ఇల్లు మంజూరయ్యే అవకాశం ఉండటం వల్ల, ప్రస్తుతం మంజూరై నిర్మాణం జరుగుతున్న ఇండ్ల పనులను వేగవంతం చేయించి ఇళ్ళ నిర్మాణం పూర్తయ్యేలా చేయాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఈజిఎస్ ఏపీవో కోటేశ్వరరావు, హౌసింగ్ ఏఈలు నాగేంద్ర, స్వప్న, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓణీల వేడుకకు హాజరై చిన్నారులను ఆశీర్వాదించిన నాయకులు



**చింతకాని మే 14 ప్రజాజ్యోతి ప్రతినిధి** : జగన్నాధపురం గ్రామానికి చెందిన కేత బోయిన నరేష్ సౌజన్య దంపుతుల కుమార్తెలు ఓణీల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.. మరియు గ్రామ పెద్దలు ఈ వేడుకకు. మక్కేపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ బందెల నాగార్జున. వార్డ్ మెంబర్ తోటకూరి హరీష్. గ్రామ పెద్దలు తోటకూరి నాగేశ్వరరావు.తోటకూరి సైదేశ్వ రావు. తాళ్లూరి రమేష్.తన్నీరు పుల్లయ్య. తాళ్లూరి శ్రీను. యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మెట్టెల కృష్ణ. మైనార్టీ సెల్ అధ్యక్షుడు షేక్ సైదా. చిర్ర నాగేశ్వరరావు. పొదిల్లా సతీష్. తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

- ఆనందోత్సాహంతో పేద ప్రజలు



**చింతకాని మే 14 ప్రజాజ్యోతి ప్రతినిధి** :మండల పరిధిలోని నాగులవంచ గ్రామంలోని ఇందిరమ్మ రాజ్యం, ప్రజాపాలనలో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఆర్థిక & విద్యుత్, ప్రణాళిక శాఖ మంత్రి వర్యులు మల్లు భట్టి విక్రమార్క కృషితో నాగులవంచ గ్రామానికి చెందిన శిలివేరు నాగదేవత వీరబాబు నిర్మించుకున్న ఇంటిని ఈరోజు గృహప్రవేశం చేశారు ఈ కార్యక్రమానికి నాగులవంచ గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మత్కేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు నాగులవంచ మాజీ సర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కంభం వీరభద్రం హాజరై ,ఇంటిలోకి ప్రవేశం చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. ప్రజాపాలన ప్ర భుత్వంలోని ప్రతి పేదవారు సొంత ఇంటిని నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు ఆలిస్యం బసవయ్య దేవాలయ కమిటీ సభ్యులు వెచ్చ మంగపతి రావు,సిరిసాని రమణ ప్రసాద్ ( బాబు ),ముత్తినేని ప్రియాంక గ్రామ పెద్దలు,జొన్నలగడ్డ సుధాకర్, ఏసు గోపయ్య, సిలివేరు వీరబాబు,కాకర్ల వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

## కాంపల్లి శేషగిరిరావుకి నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు



**చింతకాని మే 14ప్రజాజ్యోతి ప్రతినిధి** : శేషగిరి మరణం పార్టీకి తీరం లోటు మండల పరిధిలోని రైల్వే కాలనీ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంపెల్లి శేషగిరిరావు జ్ఞాపకార్థ కూడిక (దిన దిశ )కార్యక్రమానికి హాజరై వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి,కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతి తెలియజేశా రు. అనంతరం అంబటి మాట్లాడుతూ శేషగిరి అకాల మరణం చెందటం చాలా బాధాకరమని,కాంగ్రెస్ పార్టీకోసం ఎంతో కృషి చేశారని,కాంగ్రెస్ పార్టీకి నిరంతరం సైనికులగా పని చేశాడని,ఈ రైల్వే కాలనీలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ఎంతో కృషి చేసారు అని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ శేషు కుటుంబానికి ఎప్పుడు అండదండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ కాంగ్రెస్ నాయకులు మడిపల్లి భాస్కర్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య,నాగులంచ గ్రామ శాఖ అధ్యక్షులు కంభం వీరభద్రం,మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## మృతుడు రవికి నివాళులర్పించిన పలువురు నాయకులు

**కారేపల్లి, మే14, ప్రజా జ్యోతి** : సింగరేణి మండల పరిధిలోనివిశ్వనాధపల్లి గ్రామానికి చెందిన గంగాధరణి రవీంద్ర చారి(38)వెన్నెముక సమస్యతో బాధపడుతూ హైదరాబాదులోని ఓ ఆసుపత్రిలో ఆపరేషన్ చేయించుకున్న అనంతరం చికిత్స పొందుతూ గురువారం ఉదయం మృతి చెందాడు.దీంతో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి.రవీంద్ర చారి నిత్యం ఆటో నడుపుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు.పేద కుటుంబానికి చెందిన రవీంద్ర చారి అకాల మృతితో ఆ కుటుంబం దిక్కు తోచని స్థితిలో ఉంది.ఆటో నడుపుకొని జీవించే పేద కుటుంబానికి చెందిన రవి మృతి వల్ల కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆటో యూనియన్ నేతలు కోరారు. రవీంద్ర చారి మృతి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ముత్యాల వెంకట అప్పారావు, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర నేతలు వెంగళం నాగ బ్రహ్మచారి,తుమ్మోజు రామమూర్తి, ఆటో యూనియన్ నేతలు నివాళులర్పించిన వారిలో ఉన్నారు.మృతుడు రవీంద్ర చారికి భార్య సౌజన్య,కుమారుడు సాత్విక్ ఉన్నారు.



## మోటమర్రి లో బడిబాట కార్యక్రమం

- కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో అద్భుత ఫలితాలు
- అత్యధిక ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపిన గ్రామ సర్పంచ్ మర్రి సురేష్
- మోటమర్రి పాఠశాల ప్రధానోపాధ్యాయులు మన్నవ లోవేల్ కుమార్





**బోనకల్, మే 14(ప్రజా జ్యోతి)** :రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాల్లో ఈ నెల 11 నుండి 17 వరకు నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాలలో భాగంగా గురువారం జడ్పీహెచ్ఎస్ మోటమర్రి ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో గ్రామం లో బడి బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముందుగా విద్యార్థులతో గ్రామములో బడిబాట ర్యాలీ నిర్వహించారు. అనంతరం తల్లిదండ్రులతో గ్రామపంచాయతీ ఆవరణలో పిటిఎం ఏర్పాటు చేసారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మన్నవ. లోవేల్ కుమార్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న అన్ని సౌకర్యాలపై వివరించారు. వచ్చే విద్యా సంవత్సరం నుండి ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం తో పాటు బ్రేక్ ఫాస్ట్ ను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పినారు. గ్రామ సర్పంచ్ మర్రి సురేష్ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో పేరెంట్ టీచర్స్ అసోసియేషన్ మీటింగ్ జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మర్రి సురేష్ మాట్లాడుతూ... ప్రభుత్వము చాలా ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వ పాఠశాలల విద్యను ప్రోత్సహిస్తున్నది. అందుకనే ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు ఉచిత యూనిఫామ్, ఉచిత పాఠ్యపుస్తకాలు, మంచి పౌష్టికాహారము, ఎడ్యుకేషన్ కిట్టు అందజేస్తూ ప్రభుత్వ విద్యను బాగా ప్రోత్సహిస్తున్నది. కావున గ్రామస్తులందరూ కూడా తమ పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలోనే చదువుకునేలా ప్రోత్సహించాలని అన్నారు. ఈ సంవత్సరం 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు వచ్చినందున పాఠశాల ప్రధానోపాధ్యాయున్ని ప్రథమ, ద్వితీయ స్థానంలో వచ్చిన విద్యార్థినులను గ్రామ సర్పంచ్ మరి సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి భూక్య రాకేష్, గ్రామ సర్పంచ్ మర్రి సురేష్, జిపిఓ, ఉపాధ్యాయులు కొమ్ము శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయిని బండి శ్రీవాణి, పాఠశాల జూనియర్ అసిస్టెంట్ కోటేశ్వరరావు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు, డ్వాక్రా గ్రూప్ మహిళలు పాల్గొన్నారు.

## సింగరేణి గ్రామములో ఉచిత కరాటే శిక్షణ

- సర్పంచ్ మేదరి టోనీ



**కారేపల్లి, మే 14, ప్రజాజ్యోతి:** సింగరేణి గ్రామం లోని యువతి యువకులకు ఉచిత కరాటే శిక్షణ ఇవ్వబడునని సింగరేణి సర్పంచ్ మేదర వీర ప్రతాప్ (టోనీ) గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ వేసవి సెలవులను దృష్టిలో పెట్టుకొని మన సింగరేణి గ్రామంలోని పిల్లలకు (స్త్రీ పురుషులకు) ఉచిత కరాటే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. కరాటే నేర్చుకోవాలనే ఆసక్తి గల విద్యార్థిని విద్యార్థులు గ్రామ పంచాయతీ ఆఫీస్ లో పేర్లు నమోదు చేసుకోగలరు. ఎలాంటి ఫీజు లేకుండా ఉచిత శిక్షణ సింగరేణి గ్రామస్తులకు మాత్రమే ఇవ్వబడుతుంది. దరఖాస్తు చేసుకునే వారి వయసు 6 సంవత్సరాల నుంచి 30 సంవత్సరాలు లోపు ఉన్న వారు మాత్రమే అర్హులని అన్నారు.కరాటే నేర్చుకోవడం వల్ల శారీరక, మానసిక ఆరోగ్యంతో పాటు ఆత్మరక్షణ మెరుగుపడుతుంది. ఇది ముఖ్యంగా పిల్లలలో ఏకాగ్రత, క్రమశిక్షణ,ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తుంది. ఆపద సమయంలో తమను తాము రక్షించుకోవడానికి, శారీరక దృఢత్వం కోసం కరాటే ఒక అద్భుతమైన యుద్ధ కళ అని ఆయన పేర్కొన్నారు. సింగరేణి గ్రామపంచాయతీ పరిధిలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన తెలిపారు.

## రైతుల శ్రమను దోచుకుంటే ఊరుకోం

- ఎస్ ఐ కు పిర్యాదు చేసిన బిఆర్ఎస్ నాయకులు



**చింతకాని మే 14 ప్రజాజ్యోతి ప్రతినిధి:** మక్క రైతుల అమాయకత్వాన్ని, అవసరతను ఆసరాగా చేసుకుని, మక్క పంటను మార్కెట్కు తరలించే లారీలకు సంబంధించి కృత్రిమ కొరత సృష్టించి, లారీ కాంట్రాక్టర్ భద్రం రైతుల దగ్గర ఒక్కో టిక్కీకి ₹50 నుండి ₹100 వరకు అక్రమంగా వసూలు చేస్తున్నటువంటి సందర్భంలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనా మేరకు,రైతులను ఇబ్బంది పెడుతున్న సదరు కాంట్రాక్టర్ పై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి ఈ దోపిడీని అరికట్టి రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఈరోజు బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో చింతకాని ఎస్ఐ కు ఫిర్యాదు చేయడం జరిగింది.రైతు పండించిన ప్రతి గింజకూ సరైన ధర దక్కాలి, రవాణాలో ఇలాంటి దళారీ వ్యవస్థను, అక్రమ వసూళ్లను బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది. రైతు శ్రేయస్సే ధ్యేయంగా మా పోరాటం కొనసాగుతుంది ఈ కార్యక్రమంలో చింతకాని బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు కార్యదర్శి బొద్దు వెంకటరామారావు,మాజీ ఎంపీపీ రత్నాకర్,మాజీ వైస్ ఎంపీపీ హనుమంతరావు ,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నాగయ్య నారపోగు, నాయకులు గడ్డం శ్రీను, సర్పంచ్ పరిశుద్ధరావు,నాయకులు నన్నక గోవిందరావు పాల్గొన్నారు.

## ఖమ్మం డిసిసి అధ్యక్షుడిని కలిసిన భూక్య బాలకృష్ణ



**బోనకల్, మే 14 (ప్రజా జ్యోతి):** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ ను బోనకల్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి భూక్య బాలకృష్ణ గురువారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. కలిసి అనంతరం బోనకల్ మండల రాజకీయాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ జిల్లా కార్యదర్శి భూక్య బాలకృష్ణతో అన్నారు. రానున్న స్థానిక జడ్పిటిసి, ఎంపీటీసీ ఎన్నికల్లో మండలంలోని గ్రామాలలో అత్యధిక స్థానాలు గెలిచే విధంగా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. బోనకల్ మండలంలో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు గెలిపించి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు కానుకగా ఇవ్వాలని అన్నారు. కాబట్టి మండల కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసికట్టుగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని కోరారు.

## రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని మద్దతు ధరతో కొనుగోలు చేస్తాం

- రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లు
- హమాలీలు, రవాణా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు
- కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి పరిశీలించిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

రైతులు పండించిన ప్రతి గింజ ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.కూసుమంచి మండలం పాలేరు గ్రామంలో జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ – సెర్ప్ ద్వారా శ్రీ లక్ష్మి గ్రామ సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్న రకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా కొనుగోలు కేంద్రంలో రైతుల నుంచి ధాన్యం సేకరణ, తూకం, నాణ్యత ప్రమాణాలు, నిల్వ ఏర్పాట్లు తదితర అంశాలను మంత్రులు పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వేగవంతంగా ధాన్యం కొనుగోళ్లు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల విషయంలో పూర్తిస్థాయిలో కట్టుబడి ఉందన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకూ మద్దతు ధరతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని హామీ ఇచ్చారు.ధాన్యం కొనుగోళ్ల కోసం ప్రభుత్వం 22 వేల కోట్లతో ఈ సీజన్లో రాష్ట్ర వ్యాప్తంగా 82 నుంచి 85 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం కొనుగోలు చేయనున్నట్లు వెల్లడించారు.ప్రస్తుతం హమాలీలు, లారీ వాహనాల కొరత వంటి సమస్యలు ఉన్నాయని మంత్రి తెలిపారు. సాధారణంగా బీహార్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచి హమాలీలు వస్తారని, ఇటీవల పశ్చిమ బెంగాల్ అసెంబ్లీ ఎన్నికలు, బీహార్లో వ్యవసాయ సీజన్ పొడిగింపు కారణంగా హమాలీల కొరత తీవ్రంగా ఉందన్నారు. అయినప్పటికీ ప్రభుత్వం ఆ సమస్య పరిష్కారానికి అత్యవసర చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు.రవాణా సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని మంత్రి తెలిపారు.వచ్చే 15రోజులపాటు లారీలు, డీసీఎంలను ఇతర అవసరాలకు కాకుండా ధాన్యం రవాణాకే వినియోగించాలని నిర్ణయించామని చెప్పారు. ధాన్యం రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.మంత్రులు జిల్లాల వారీగా పర్యటిస్తూ కొనుగోళ్ల ప్రక్రియను సమీక్షిస్తున్నారని, రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, సిపి సునీల్ దత్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డిఆర్డిఓ శ్రీరామ్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ.అలీం,ఇంచార్జీ డిఎం సివిల్ సప్లై సునీల్ రెడ్డి, డిసిఓ గంగాధర్, సెంటర్ ఇంచార్జీ రేణుక, ఏఈఓ, సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యం

- ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాలకు మేలు జరుగుతోంది
- పార్టీ జెండా మోసిన వారిని నాయకత్వం గుర్తిస్తుంది
- కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి నాయక్



**కారేపల్లి, మే 14, ప్రజా జ్యోతి:** ప్రజా సమస్యల పరిష్కారమే పార్టీ ప్రధాన లక్ష్యం, ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతోందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి అన్నారు. ఖమ్మం డీసీసీ కార్యాలయంలో గురువారం జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి బానోతు రామ్మూర్తి ఆధ్వర్యంలో ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. బానోతు రామ్మూర్తి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలపై పార్టీ కార్యకర్తలు క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేయాలని చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వాలు చేయలేని పనులు కాంగ్రెస్ ప్రభుత్వం చేసి చూపిస్తుందని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుకున్న వారంతా సంతోషంగా ఉన్నారని తెలిపారు. గత పాలకులు విస్మరించిన పేదింటికలను ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా ప్రభుత్వం తీరుస్తున్నదని, మొదటి విడత మంజూరైన ఇళ్లన్నీ గృహప్రవేశాలకు సిద్ధమవుతున్నాయని పేదలు కట్టుకున్న ఆ ఇళ్లను చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. రెండో విడత కూడా మంజూరు చేసేందుకు ప్రభుత్వం సిద్ధమవుతుందని, అర్హులైన పేదలందరికీ దశలవారీ గా ఇందిరమ్మ ఇళ్లను ప్రభుత్వం మంజూరు చేస్తుందని తెలిపారు. రైతులు పండించిన పంటలు అమ్ముకోవడానికి రైతులు ఎక్కడా ఇబ్బంది పడకూడదని ముఖ్యమంత్రి, మంత్రి వర్గం ప్రత్యేకంగా సమీక్షలు నిర్వహించి రైతులకు మేలుచేసే కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు అన్ని అద్భుత ఫలితాలను ఇస్తున్నాయని, మహిళలకు ఉచిత బస్సు పథకంతో పాటు స్వయం సహాయక సంఘాలకు వడ్డీలేని రుణాలను మంజూరు చేస్తూ మహిళలు ఆర్థికంగా బలపడేందుకు ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డు లను మంజూరు చేయడంతో పాటు వారందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తూ పేదలందరూ సన్న బియ్యం తో భోజనం చేసేలా చేపట్టిన కార్యక్రమం మంచి ఫలితాలను ఇస్తుందని అన్నారు. ఉచిత కరెంటు ఇచ్చి ప్రతి ఇంట్లో వెలుతురు నింపుతూ పేద ప్రజలపై ఆర్థిక భారం పడకుండా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన ప్రతి కార్యకర్తను పార్టీ నాయకత్వం గుర్తిస్తుందని తెలిపారు. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు పార్టీ కార్యక్రమాలను కూడా కార్యకర్తలు, నాయకులు గ్రామాల్లో చేపట్టాలని పిలుపునిచ్చారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ అసమర్థ విధానంతో నీట్ పరీక్షను రద్దు చేయడం వల్ల విద్యార్థులు ఎంతగానో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. నీట్ రద్దు చేసి విద్యార్థులను మానసికంగా ఇబ్బందులకు గురి చేసిన కేంద్ర ప్రభుత్వ విధానాన్ని జిల్లా కాంగ్రెస్ పార్టీ ఖండిస్తుందని తెలిపారు.

## నీటి గుంటలో పడి యువకుడు మృతి



**బోనకల్, మే 14 (ప్రజా జ్యోతి):** నీటి గుంటలో పడి ప్రమాదవశాత్తు ఓ యువకుడు మృతి చెందిన సంఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... మండల పరిధిలోని ఆళ్లపాడు గ్రామానికి చెందిన ముంగి వెంకట్రావు (20) తన సొంత పనుల నిమిత్తం మధిర కు వెళ్లాడు. అక్కడ పని ముగించుకొని తిరిగి వస్తూ కలకోట గ్రామంలో ఆగి తన ఫ్రెండ్స్ తో కలిసి కలకోట గ్రామంలో హిందూ స్మశాన వాటిక దగ్గర రాళ్ల వాగులో ఈత కొట్టడానికి వెళ్లాడు. దిగిన సమయంలో ఒకేసారి లోతులో వెళ్లి ఊపిరాడక చనిపోయాడు. కలకోటలో గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది. స్థానికుల సమాచారం మేరకు ఘటన స్థలానికి గ్రామస్థులు చేరుకున్నారు. వెంటనే బయటకు తీసే ప్రయత్నం చేసినప్పటికీ అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు. వెంకట్రావు మృతి చెందడంతో ఆయన కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. కుటుంబ సభ్యుల రోదనలు హృదయ విదారకంగా మారాయి. వెంకట్రావు మృతి చెందడంతో ఆళ్లపాడు గ్రామస్తులు కన్నీరు మున్నీరయ్యారు.

## ప్రకృతి ఒడిలో పుట్టిన స్వచ్ఛత

# గిరిజన సేంద్రియ ఉత్పత్తుల విక్రయ కేంద్రం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**




నేటి యాంత్రిక జీవనంలో,రసాయనాలతో నిండిన ఆహార పదార్థాల వల్ల మనిషి ఆరోగ్యం దెబ్బతింటోంది. ఈ తరుణంలో వినియోగదారులకు పూర్తి సేంద్రియ, సహజ సిద్ధమైన ఉత్పత్తులను అందించడమే లక్ష్యంగా టీడీపీ ఆఫీస్ సమీపంలోని సేంద్రియ మార్కెట్ లోపల గిరిజన షాప్ తమ సేవలను అందుబాటులోకి తెచ్చింది.నాణ్యతకు, నమ్మకానికి నిలువుటద్దంఎటువంటి రసాయన ఎరువులు లేదా కృత్రిమ రంగులు వాడకుండా, అడవిలో సహజంగా లభించే వస్తువులతో గిరిజనులు తయారు చేసిన ఉత్పత్తులు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. గిరిజన ప్రాంతాల నుండి నేరుగా సేకరించిన వస్తువులు కావడం వల్ల వీటిలో పోషక విలువలు మెండు గా ఉంటాయి.మా వద్ద లభించే ముఖ్యమైన ఉత్పత్తులు మా షాపులో లభించే ప్రతి వస్తువు నాణ్యతలో రాజీ పడకుండా సేకరించబడినవి:అడవి తేనె: అడవిలోని సహజ సిద్ధమైన తేనెతుట్టెల నుండి సేకరించిన స్వచ్ఛమైన తేనె. ఇది రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది.కుంకుడు రసం, న్యాచురల్ సబ్బులు,చర్మానికి, జుట్టుకు ఎటువంటి హాని చేయని ప్రకృతి సిద్ధమైన కుంకుడు రసం,మూలికా సబ్బులు ఇక్కడ లభిస్తాయి.ప్రపంచ ప్రసిద్ధి గాంచిన అరకు కాఫీ పొడి, దాని అసలైన సువాసన,రుచితో అందుబాటులో ఉంది.ఆరోగ్య పానీయాలు: వేసవి తాపాన్ని తగ్గించే నన్నారి,జీర్ణక్రియను మెరుగుపరిచే త్రిఫల రసం, పవిత్రమైన బిల్వ రసాలు ప్రత్యేకంగా లభించును.స్వచ్ఛమైన పసుపు,కుంకుమ,వినియోగదారులకు విజ్ఞప్తి"ఆరోగ్యమే మహాభాగ్యం" అనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిన ఈ గిరిజన సేంద్రియ షాపును సందర్శించి, ప్రకృతి ప్రసాదించిన స్వచ్ఛమైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.గిరిజన ఆర్థి కాభివృద్ధికి తోడ్పడుతూనే, మీ కు టుంబ ఆరోగ్యానికి భరోసా కల్పించుకోవాలని మేము ఆశిస్తున్నాము.**మా చిరునామా గిరిజన షాప్, సేంద్రియ మార్కెట్, టీడీపీ ఆఫీస్ దగ్గర.**

## దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా అరెస్ట్




**కల్లూరు మే 14: ప్రజా జ్యోతి** దేవాలయాలలో దొంగతనాలు చేసే అంతర్ రాష్ట్ర దొంగల ముఠా ను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించ్చినట్లు కల్లూరు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు బుధవారం సాయంత్రం కల్లూరు ఎస్సై హరిత తన సిబ్బందితో కల్లూరు శివారులో గల మధిర రోడ్డులో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా అనుమానస్పదంగా కనిపించిన 1) బోలుసు ఏసుబాబు @ మానికల ఏసుబాబు ,23 సం, ఓబులపాలెం గ్రామం మైలవరం మండలం, ఎన్టీఆర్ జిల్లా R/oఎర్రగుంటపాడు గ్రామం, వేంసూర్ మండలం 2) చేవూరి ఆదినారాయణ 30 సం,, R/o కోటపాడు గ్రామం చాట్రాయి మండలం, ఎన్టీఆర్ జిల్లా 3) తుమ్మల మురళి 25 సం, R/o ఎర్రగుంటపాడు గ్రామం వేంసూర్ కు చెందిన ముగ్గురు నిందుతులు రెండు ద్విచక్ర వాహనాలపై వస్తూ కల్లూరు పోలీసు వారిని చూసి పారిపోవుటకు ప్రయత్నించుండగా, వారిని వెంబడించి పట్టుకొని వారి యొక్క వెలి ముద్రలను ఎమ్మెస్ సి డి డివైస్ లో చెక్ చేయగా, వారిలో ఇద్దరి వేలి ముద్రలు డేటా బేస్ లో మ్యాచ్ అయ్యాయని పేర్కొన్నారు. పోలీస్ డేటా బేస్ ప్రకారం ఇద్దరు గతంలో పలు దొంగతనాలు చేసి జైలుకు వెళ్లి వచ్చారని తెలిసిందని, వెంటనే వారిని అదుపులోకి తీసుకొని విచారించగా నిందితులు రాత్రిపూట మోటార్ సైకిళ్ళ పై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ సరిహద్దు మండలాల లో తిరుగుతూ దేవాలయాలను రెక్కీ చేసి ఎవరూ లేని సమయంలో వెళ్లి ఆ దేవాలయములోని హుండీలను పగులగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకుపోవడం అలాగే దారి వెంట ఉన్న కిరాణా షాపులను పగలగొట్టి అందులోని సరుకులు,డబ్బులను దొంగలిస్తామని ఒప్పుకున్నారన్నారు. గత ఆరు నెలలుగా వీరు కల్లూరు మండలం చెన్నూరు, చిన్నకోరుకొండి, తల్లాడ మండలం లోని వెంకటగిరి, మధిర మండలం లోని మల్లారం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని విస్సనపేట, ఆంజనేయ స్వామి దేవాలయాలలో హుండీలను పగులగొట్టి అందులోని సొత్తు ను, అలాగే చెన్నూరు లోని ఒక కిరాణాషాపు లో దొంగతనం, పెనుబల్లి లోని పోస్ట్ ఆఫీస్ లో దొంగతనం చేశారు. నిందుతుల నుండి దొంగతనం చేయడానికి ఉపయోగించిన రెండు మోటార్ సైకిళ్ళు, గడ్డపారను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. చోరి కేసుల్లో నిందుతులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన డి హరిత ఎస్సై కల్లూరు, హెడ్ కానిస్టేబుల్లు నాగేంద్ర బాబు, సత్యనారాయణ, నరసింహారావు, కల్లూరు పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఏసీపీ అభినందించారు .

## సైబర్ నేరస్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **ఇన్స్పెక్టర్ భానుప్రకాష్**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :**ఖమ్మం పట్టణంలోని ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ లో సైబర్ మోసం ఫిర్యాదు పై కేసు నమోదు చేయనైనది. ఇట్టి పిర్యాదులో బాధితుడు ఖమ్మం అర్బన్ పరిధిలోని బాలాజీనగర్ కు చెందిన వ్యక్తి తన క్రెడిట్ కార్డు, బ్యాంకు ఖాతా నుండి అనధికారికంగా డబ్బుల ను సైబర్ మోసాగాలు మాయం చేసినట్లు ఫిర్యాదు నమోదు చేశారు. ఫిర్యాదుదారుడి కథనం ప్రకారం, బాధితుడికి ఒక మొబైల్ నంబర్ నుండి ఏపీకే ఫైల్ పంపబడింది. ఆ ఫైల్ ను ఓపెన్ చేసిన తర్వాత మొబైల్ ఫోన్ హ్యాక్ అయినట్లు భావిస్తున్నారు.అనంతరం, తన క్రెడిట్ కార్డు ద్వారా సుమారు రూ 1,00,000,బ్యాంకు ఖాతా నుండి ₹రూ 12,200 అనధికారికంగా లావాదేవీలు జరిగినట్లు పేర్కొన్నారు. ఇట్టి లావాదేవీల సమాచారం వచ్చిన వెంటనే బాధితుడు బ్యాంక్ కస్టమర్ కేర్ ను సంప్రదించి, ట్రాన్సాక్షన్లను నిలిపివేయాలని కోరినట్లు తెలిపారు. వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ సెంటర్ 1930కు ఫోన్ చేసి పిర్యాదు నమోదు చేసినట్లు గా తెలిపినరు తరువాత ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ కు వచ్చి ఫిర్యాదు ఇచ్చినారు ఇట్టి పిర్యాదు పై క్రై.నేం.254/2026 U/s. 318(4) BNS 66D IT ACT క్రింద కేసు నమోదు చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై పూర్తిస్థాయి దర్యాప్తు నిర్వహిస్తున్నారు.**ప్రజలకు విజ్ఞప్తి:**ఖమ్మం జిల్లా పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్రజలను అప్రమత్తంగా ఉండాలని,నిరుద్యోగులను, ఇంట్లో ఉండే మహిళలు, ఇతరులకు అధిక లాబాలు వస్తాయని పెట్టుబడులు పెట్టాలని వారిని ప్రలోభపెట్టి అమాయక ప్రజల బ్యాంక్ ఖాతాల నుండి నేరస్తుల ప్రమేయం లేకుండా సైబర్ నెరస్తూలు డబ్బులను నేరస్తుల ఖాతాలకు మళ్లిస్తునారు.పెట్టుబడులు పెట్టే ముందు వాస్తవికతను పరిశీలించి పెట్టు బడులు పెట్టాలని,అనధికారిక ఏపీకే ఫైల్స్ ను క్లిక్ చేయవదు.సైబర్ నెరగాలు ఇతర మార్గాల ద్వారా బాధితుల బ్యాం క్ ఖాతాలు ఖాళీ చేస్తారు కావున అప్రమత్తంగా వుంటే ఇట్టి సైబర్ నేరాల ను నీయంత్రించవచ్చు అని ప్రతి ఒక్కరూ ఇట్టి సైబర్ నేరాల పై అవగాహన తో వ్యవహరించాలి.

## విద్య జీవితంలో వెలుగులు నింపుతుంది

- **గౌరవరపు జగదీష్**



**వైరా మే 14 ప్రజా జ్యోతి** విద్యార్థులు శ్రద్ధగా చదివితే, విద్య జీవితంలో వెలుగులు నింపుతుందని, తెలంగాణ రక్షణ సేన టిఆర్ఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జ్ గౌరవరపు జగదీష్అన్నారు. అనంతగిరి మండల పరిధిలోని గొండ్రాల గ్రామానికి చెందిన గౌరవరపు రవి, సరస్వతి దంపతుల విద్యార్థులు టెన్త్, ఇంటర్ ఫలితాల్లో మండలంలో టాపర్లుగా నిలిచిన మహేశ్వరి, ఎలమంచిలిలను గురువారం జగదీష్ ఇంటికి వెళ్లి శాలువతో సత్కరించి విద్యార్థినిలకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులకు చదువు లేకపోయినా చదువు గొప్పతనాన్ని తెలుసుకొని పిల్లల్ని మంచిగా చదివించడం గొప్ప విషయం అన్నారు. శ్రద్ధతో చదువుకొని మంచి మార్కులు సాధించి, తల్లిదండ్రుల కష్టానికి ప్రతిఫలం ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వ విద్యాలయాల్లో చదివినప్పటికీ, కార్పొరేట్ విద్యార్థులతో పోటీపడి ర్యాంకులు సాధించడం విద్యార్ధినిల కృషికి నిదర్శనం అన్నారు. భవిష్యత్తులో ఉన్నత విద్యను అభ్యసించి గొప్ప పొజిషన్ లోకి రావాలని సూచించారు. పేద కుటుంబానికి చెందిన విద్యార్థినిలను ఆశీర్వదించి. ఏ అవసరం వచ్చినా ఫోన్ చేసి అడిగితే సాయం చేస్తానని జగదీష్ చెప్పారు. ఈ కార్యక్రమంలో గొండ్రాల గ్రామపంచాయతీ సర్పంచ్ కలకొండ లక్ష్మయ్య, వార్డు నెంబర్ ఉప్పునూతల వెంకట నాగేశ్వరరావు, కర్నె వెంకన్న, గౌరవరపు కోటేశ్వరావు, గౌరవరపు రామారావు, సునీత, ఏసుమనీ తదితరులు పాల్గొన్నారు.

## నిబద్ధత గల నాయకులు బసవయ్య, నర్సింహరావు

- **వర్ధంతి సభలలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బెజవాడ**

**బోనకల్, మే 14 (ప్రజా జ్యోతి):** భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) మండల నాయకులు మాజీ సర్పంచ్ వంగాల బసవయ్య, మాజీ ఎంపిటిసి మరీదు నరసింహారావులు నిబద్ధత గల నాయకులని సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు బెజవాడ రవిబాబు కొనియాడారు. మండలంలోని మోటమర్రి గ్రామంలో వంగాల బసవయ్య 11వ, మరీదు నరసింహారావు 4వ వర్ధంతి సభలను గురువారం నిర్వహించారు. ముందుగా వారి స్మారక స్థూపాలకు సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవిబాబు మాట్లాడుతూ... నిజానికి భారత ప్రజాస్వామ్యాన్ని ప్రజల వైపు నిలబెట్టడంలో, అధికారాల అహంకారానికి అడ్డుకట్ట వేయడంలో, కార్మిక రైతాంగ వర్గాలకు అండగా నిలబడడంలో కమ్యూనిస్టులే కీలక భూమిక పోషిస్తున్నారన్నారు. భారతదేశంలో ఎనిమిది గంట పనివిధానం, కనీస వేతనాలు, కార్మిక హక్కులు, రైతు సంఘాల బలం, భూసంస్కరణలు, ప్రభుత్వ రంగ పరిరక్షణ ఇవన్నీ ఒక్క రోజుల్లో ఏర్పడినవి కావనీ, వీటి వెనుక దశాబ్దాల పాటు సాగిన వామపక్ష పోరాటాల చరిత్ర ఉందని అన్నారు. నేడు సాధారణ ఉద్యోగి పొందుతున్న హక్కులు కమ్యూనిస్టు ఉద్యమాల వల్లే సాధ్యమయ్యాయి. ఈ ఉద్యమాల వెనుక అనేకమంది త్యాగాల చరిత్ర ఉందని అన్నారు. సీనియర్ నాయకుడిగా బసవయ్య పార్టీ నిర్మాణంలో, గ్రామ అభివృద్ధిలో కీలకభూమిక పోషించరన్నారు. మాజీ సర్పంచ్గా, సిపిఐ మండల కార్యదర్శిగా ఆయన చేసిన సేవలు అభినందనీయమని కొనియాడారు. పీడిత, తాడిత, అణగారిన వర్గాల ప్రజల కోసం, కార్మికుల, కర్షకుల హక్కుల కోసం అహర్నిశలు పోరాడిన నేతగా బసవయ్య నిలిచారన్నారు. మరీదు నర్సింహారావు సిపిఐ గ్రామ కార్యదర్శిగా, ఎంపిటిసీగా ప్రజా సమస్యల పరిష్కారానికి రాజకీయాలకు అతీతంగా పనిచేశాడన్నారు. నీతి, నిజాయితీ మారుపేరుగా నర్సింహరావు నిలిచాడని అన్నారు. బసవయ్య, నర్సింహరావులు లేనిలోటు మోటమర్రి గ్రామానికి, మండల పార్టీకి తీరనిలోటన్నారు. రానున్న రోజుల్లో వారి ఆశయాలను యువత స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్రి నాగేశ్వరావు, శాఖ కార్యదర్శి వంగాల కృష్ణ, నాయకులు మరీదు నాగేశ్వరరావు, వంగాల బ్రహ్మం, వంగాల నరేంద్ర, వంగాల గోపి, మరీదు మల్లయ్య, రెడ్డిమల్ల నాగయ్య, నాగమణి, వెంకట్రావమ్మ తదితరులు పాల్గొన్నారు.

